మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 135 బుధవారం 05 - 11 - 2025 పేజీలు: 8 వెల: 4

## కార్తీక దీపోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు



3లో..

# మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కు జనసందోహం

- మంగళగిరిలో 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- సమస్యల పరిష్కారం కోసం అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు





మన గళం,మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం 70వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ప్రజాదర్బార్ నిరంతరాయంగా సాగుతోంది. తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజలు ఉదయం నుంచే కార్యాలయానికి తరలివచ్చారు. లోకేశ్ ప్రతి ఒక్కరి వినతులను ఓపికగా విని, ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 2 వేల మందిని కలసి వినతులు స్వీకరించినట్లు తెలిసింది. స్థానిక సమస్యల పరిష్కారంపై లోకేశ్ అక్కడికక్కడే స్పందించి, సంబంధిత అధికారులకు వెంటనే సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రజలను కలిసిన సందర్భంగా ఆయన వారితో ఫోటోలు కూడా దిగారు. క్యూలో ఉన్న చివరి వ్యక్తిని కలిసే వరకు ప్రజాదర్బార్ కొనసాగుతుందని మంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. ప్రజల సమస్యల పరిష్కారాన్ని ప్రథమ ప్రాధాన్యంగా చూస్తున్నామనే విషయాన్ని లోకేశ్ మరోసారి ఈ కార్యక్రమం ద్వారా స్పష్టం చేసినట్టు పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.



## బస్సు ప్రమాదంపై స్పందించిన మానవ హక్కుల కమిషన్

మన గళం, హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద జరిగిన భయానక బస్సు ప్రమాదంపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసి చర్యలు ప్రారంభించింది. ఈ ఘటనలో 19 మంది దుర్మరణం చెందగా, పలువురికి తీవ్ర గాయాలు అయిన విషయం తెలిసిందే. కమిషన్ డిసెంబర్ 15వ తేదీలోపు సమగ్ర నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖ ప్రధాన కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. అలాగే జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీలకు కూడా నివేదికను పంపాలని కమిషన్ ఆదేశించింది. ప్రమాద సమయంలో టిప్పర్‌లో ఉండిన కంకర బస్సుపై పడటమే అధిక ప్రాణనష్టం కు కారణమైందని ప్రాథమిక సమాచారం. ఈ ఘటన మళ్లీ రోడ్డు భద్రత, రవాణా తనిఖీల వ్యవస్థ, హెవీ వాహనాల నియంత్రణపై కీలక ప్రశ్నలు లేవనెత్తింది.

## కరూర్ విషాదం తర్వాత కీలక చర్యలు

- భద్రత కోసం కొత్త విభాగాన్ని ఏర్పాటు చేసిన విజయ్



చెన్నై, నవంబర్ 4 :మన గళం, కరూర్‌లో సెప్టెంబర్ 27న జరిగిన భయానక తొక్కిసలాట ఘటన తమిళనాడులో ఇప్పటికీ ప్రజలను కలచివేస్తూనే ఉంది. ఆ దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోవడం, దాదాపు 60 మంది గాయపడడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ నేపథ్యంలో తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ పార్టీ సమావేశాలు, ప్రచార కార్యక్రమాల్లో భద్రతపై మరింత దృష్టి సారించారు. పార్టీ నిర్వహించే సభలు,

## ఎల్‌ఎల్సీకి నీరు విడుదల చేయించండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరికి టీడీపీ వినతి



మనగళం, ఎమ్మిగనూరు : రబీ సీజన్ కు సంబంధించి తుంగభద్ర ప్రాజెక్ట్ నుంచి ఎల్‌ఎల్సీ కాలువకు నీరు విడుదల చేయించంచాలని కోరుతూ టీడీపీ నేతలు వినతి పత్రం అందజేశారు. ఎమ్మిగనూరు వచ్చిన జిల్లా కలెక్టర్ ను టీడీపీ జిల్లా అధ్యక్షుడు పి. తిక్కారెడ్డి, ఎమ్మిగనూరు శాసనసభ్యులు బీవీ జయనాగేశ్వరరెడ్డి, అదోని నియోజకవర్గం ఇన్చార్జ్ మీనాక్షినాయుడు, ఎల్‌ఎల్సీ డిస్టిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ టిప్పు సుల్తాన తదితర నాయకులు కలిసి రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. అనంతరం తిక్కారెడ్డి, జయనాగేశ్వరరెడ్డి, మీనాక్షినాయుడు విలేకరులతో మాట్లాడారు. అను నిత్యం కరువు కాటకాలతో ఉన్నటువంటి కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం, ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాల కారణంగా వేసుకున్న పంటలు పూర్తిగా నీటిపాలు అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగంతో పాటు, వ్యవసాయంపై ఆధారపడిన కూలీలు సైతం ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారన్నారు. ఈ దుర్భర పరిస్థితి నుండి రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా తుంగభద్ర డ్యామ్ లో నీరు పూర్తిస్థాయిలో ఉన్నందున రానున్న రబీ సీజన్ కు ఎల్‌ఎల్సీకి నీటిని విడుదల చేయించి, రైతాంగాన్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించామన్నారు. సానుకూలంగా స్పందిచిన జిల్లా కలెక్టర్ రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటశివప్రసాద్, రమాకాంతిరెడ్డి,గోవర్దన్ రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, బావిగడ్డ ఉసేన్సాహెబ్, వెంకటపతిరాజు, అడివప్పగౌడ్, పి. సాయిబాబు, మహేశ్వరెడ్డి, దర్మారెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిథిలాంచల్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నాం



- జాలే, దర్భంగా సభలో అమిత్ షా

మన గళం డెస్క్ : మిథిలాంచల్ ప్రాంత అభివృద్ధికి ఎన్ డి ఏ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. జాలే, దర్భంగా ప్రాంతాల్లో జరిగిన భారీ ప్రజా సభలో మాట్లాడుతూ, కోసి నదిపై వంతెనలు, రైల్వే బ్రిడ్జ్ నిర్మాణం ద్వారా మిథిలాంచల్‌ను 'ఒకటిగా' కలిపినట్లు చెప్పారు. దర్భంగా ఎయిర్‌పోర్ట్, ఎయిమ్స్ స్థాపన, మఖానా బోర్డు ఏర్పాటు వంటి కీలక ప్రాజెక్టులు ప్రాంతానికి కొత్త ఎత్తులు తెచ్చిపెడుతున్నాయని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టులు ఆరోగ్య సేవలు, రవాణా సౌకర్యాలు, పరిశ్రమలు, స్థానిక ఉపాధి అవకాశాల పెరుగుదలను వేగవంతం చేస్తున్నాయని తెలిపారు. దశాబ్దాలుగా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న కనెక్టివిటీ సమస్యను పరిష్కరించిందని, రోడ్లు - రైల్వే ప్రాజెక్టులు వాణిజ్యం, ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయని పేర్కొన్నారు. ప్రజలు భారీగా హాజరైన జాలే, దర్భంగా సభల్లో అభివృద్ధి పట్ల ఆసక్తి కనిపించిందని, రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే దిశగా చర్యలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు.

## రైతుల ఆవేదనను ఆలకించిన వైయస్ జగన్



మన గళం, కృష్ణా జిల్లా : మోంథా తుఫాను ప్రభావంతో విస్తారంగా నష్టపోయిన వరి పంటలను పరిశీలించేందుకు వైయస్ జగన్ కృష్ణా జిల్లాలో పర్యటించారు. పంట నష్టంతో ఇబ్బంది పడుతున్న రైతులను ప్రత్యక్షంగా కలిసి వారి బాధలను తెలుసుకున్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు తగిన నష్టపరిహారం అందే వరకు ఉద్యమిస్తానని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం జరిగేలా చేస్తానని భరోసా ఇచ్చారు. రైతులతో మాట్లాడిన సందర్భంగా, గత ప్రభుత్వంలో అమలు చేసిన ఉచిత పంట

2లో..

## రైతుల పేరుతో వైసీపీ నాటకాలు ఆపాలి

- వైసీపీ పాలనలో రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి లేకపోయింది
- రైతుపై ప్రేమ ఎన్నికల సీజన్‌లోనేనా?
- మంత్రి అచ్చన్నాయుడు



మన గళం, అమరావతి : రైతుల పేరు చెప్పుకొని రాజకీయ లాభం చూసే వైసీపీ నాటకాలకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందని మంత్రి అచ్చన్నాయుడు తీవ్రంగా వ్యాఖ్యానించారు. కడప జిల్లాలో ఐదేళ్ల పాలనలో రైతుల సమస్యలు కనిపించని అవినాశ్ రెడ్డి, ఇప్పుడు ఒక్కసారిగా రైతులపై ప్రేమ ప్రదర్శించడం అంటే ప్రజలను మోసగించడం తప్ప మరేమీ కాదన్నారు. ఉల్లి రైతుల సమస్యలపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించిన ఆయన గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా

2లో..

## అంతర్జాతీయ అవార్డులు అందుకోనున్న నారా భువనేశ్వరి



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి నేడు లండన్‌లో ఒకే వేదికపై రెండు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలు స్వీకరించనున్నారు. బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) ఆధ్వర్యంలో మే ఫెయిర్ హాల్‌లో ఈ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా సామాజిక సేవ, ప్రజా సంక్షేమానికి అందించిన సేవలకు గుర్తింపుగా 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025' అవార్డు నారా భువనేశ్వరికి ప్రదానం

2లో..

## అంతర్జాతీయ అవార్డులు అందుకోనున్న నారా భువనేశ్వరి

చేయనున్నారు. అదే కార్యక్రమంలో, హెరిటేజ్ ఫుడ్స్‌లో ఉత్తమ కార్పొరేట్ పాలన, పారదర్శక వ్యవస్థలు, నైతిక వ్యాపార ప్రమాణాలు అమలు చేసినందుకు గాను 'గోల్డెన్ పీకాక్' అవార్డు కూడా ఆమె స్వీకరించనున్నారు. యూకే సమయానుసారం సాయంత్రం 7 గంటలకు నిర్వహించనున్న ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. కార్పొరేట్ గవర్నెన్స్‌లో ఎఫ్ఎంసీజీ రంగానికి ఆదర్శంగా నిలిచిన హెరిటేజ్ ఫుడ్స్‌ను ఎంపిక చేసినట్లు ఐఓడీ తెలిపింది. ఒకే రోజు, ఒకే వేదికపై సామాజిక సేవకు, వ్యాపార విశిష్టతకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం అరుదైన గౌరవం అని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రైతుల ఆవేదనను ఆలకించిన వైయస్ జగన్



బీమా పథకాన్ని నిలిపివేసిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులపై అన్యాయం చేస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిసింది. పంటలు నాశనం అయినా, తక్షణ పరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని రైతులు వైయస్ జగన్‌కు ఫిర్యాదు చేశారు. చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరు రైతులకు నష్టకరమని, పంట నష్టంపై ప్రభుత్వం సకాలంలో స్పందించి సహాయం అందించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తానని, కష్టకాలంలో రైతులకు అండగా నిలబడటం తన బాధ్యతగా భావిస్తున్నానని వైయస్ జగన్ స్పష్టంచేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రైలు ప్రమాదం



బిలాస్‌పూర్, నవంబర్ 4 (మన గళం, ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో మంగళవారం జరిగిన రైలు ప్రమాదం స్థానికులను విషాదంలో ముంచేసింది. ప్రయాణికులతో వెళ్తున్న కోర్బా ప్యాసింజర్ రైలు, జయరామ్ నగర్ స్టేషన్ వద్ద ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొనడంతో భయానకంగా మారింది. ఈ దుర్ఘటనలో పదిమంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయగా, పలువురు తీవ్రంగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశమున్నట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి. సమాచారం అందిన వెంటనే రక్షణ బృందాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ధ్వంసమైన బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసే ప్రయత్నం కొనసాగుతోంది. గాయపడిన వారిని అత్యవసర సేవలతో సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. ఘటన స్థలంలో క్రమంగా శవాలను వెలికి తీస్తూ అధికారులు పరిస్థితిని అంచనా వేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. రైల్వే అధికారులు సంఘటనపై విచారణ ప్రారంభించారు. ప్రమాద తీవ్రత మరియు రైలులు ఢీకొన్న పరిస్థితులపై పూర్తి వివరాలు ఇంకా రావాల్సి ఉంది.

# రైతుల పేరుతో వైసీపీ నాటకాలు ఆపాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు ఉల్లి రైతులు నష్టపోకూడదనే ఆలోచనతో హెక్టారుకు రూ.50,000 చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించటం చారిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. మొత్తం రూ.104 కోట్లు 57 లక్షలు నేరుగా రైతులకు చేరాయని చెప్పారు. ఉల్లి ధరలు పడిపోతున్న సమయంలో క్వింటాకు రూ.1200 వ్యయంతో మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో రూ.17 కోట్లు 22 లక్షల విలువైన ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయడంతో రైతులు భారీ నష్టాల నుంచి బయటపడ్డారని గుర్తుచేశారు.

**– వైసీపీ పాలనలో రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి లేకపోయింది**

2020లో వైసీపీ పాలనలో ఉల్లి ధర పడిపోయినపుడు కేవలం క్వింటాకు రూ.770 మద్దతు ధర ప్రకటించడం తప్ప రైతుల కోసం ఎలాంటి ధైర్యవంతమైన చర్యలు తీసుకోలేదని అచ్చన్నాయుడు విమర్శించారు. వైసీపీ కాలంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుంచి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే కొనుగోలు చేసి, కేవలం రూ.75 లక్షలు మాత్రమే రైతులకు చెల్లించారని ఇది అవినాశ్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు.

"మేం రైతుల కష్టాలు అర్థం చేసుకున్నాం. అందుకే క్వింటాకు రూ.770 నిర్ణయించిన చోట రూ.1200 ఇచ్చి కొనుగోలు చేశాం. రైతు శ్రేయస్సే మా ధ్యేయం" అని మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు.

**– "రైతుపై ప్రేమ ఎన్నికల సీజన్‌లోనేనా?"**

గత ఐదేళ్లలో రైతుల సమస్యలు వైసీపీ నేతలకు ఎందుకు కనిపించలేదని ప్రశ్నించిన అచ్చన్నాయుడు, ఎన్నికలు వచ్చినప్పుడో, విపత్తులు వచ్చినప్పుడో మాత్రమే రైతుల పేరు వినిపించడం వైసీపీ నాటకమని పేర్కొన్నారు. "గత ఐదేళ్లు అవినాశ్ రెడ్డి కళ్ళకు గంతలు కట్టుకున్నారా?" అని విమర్శించారు. నష్టపరిహారం ఫైళ్లు పెండింగ్‌లో పెట్టినది ప్రస్తుత కూటమి ప్రభుత్వం కాదని, గత వైసీపీ ప్రభుత్వంలోని గందరగోళ విధానాల వల్లే ఈ పరిస్థితి నెలకొన్నదని స్పష్టం చేశారు. "రైతుల పేరుతో రాజకీయ ప్రదర్శనలు చేయడం అవినాశ్ రెడ్డి సహజ స్వభావం. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు" అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, రైతుల కోసం పనిచేస్తోందని, ధరలు పడిపోయినపుడు పరిహారం ఇవ్వడం, రైతులకు సకాలంలో పథకాలను అందించడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యత నిర్వర్తిస్తున్నదని తెలిపారు. "రైతు క్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు వైసీపీ నేతలకు కనబడకపోవడం సహజమే%% ఎందుకంటే వారికి రైతుల సమస్యలంటే అసలు పట్టింపు లేదు" అని అచ్చన్నాయుడు ఎద్దేవా చేశారు.

# కరూర్ విషాదం తర్వాత కీలక చర్యలు

ర్యాలీలు, ఇంటరాక్షన్ కార్యక్రమాల్లో జనసమూహాన్ని సమర్థంగా నియంత్రించడానికి, ప్రజల భద్రతను నిర్ధారించడానికి పార్టీ లోపల ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసే నిర్ణయం తీసుకున్నారు. ఈ వాలంటీర్ల విభాగానికి "తొండర్ అని" అనే పేరును టీవీకే నిర్ణయించింది. ఈ విభాగం భవిష్యత్తులో జరిగే అన్ని కార్యక్రమాల్లో క్రౌడ్ మేనేజ్‌మెంట్, అత్యవసర సమయంలో స్పందన, ప్రజలు సురక్షితంగా కదలికలు నిర్వహించేలా పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టనుంది. 2026 అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రాజకీయ రంగంలోకి వచ్చిన విజయ్, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు, ప్రజాసంకల్ప సభలు నిర్వహిస్తున్నారు. కరూర్ ఘటన తర్వాత తన పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని ప్రజలలో నమ్మకం పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కార్యక్రమాలు ఎంత పెద్దవి అయినా, ప్రజల ప్రాణాల కంటే ముఖ్యమైనది మరేదీ లేదని, ఇదే విషయాన్ని పార్టీ పెట్టే ప్రతి సభలో ప్రయోజనకర చర్యల ద్వారా నిరూపించాలనే లక్ష్యంతో 'తొండర్ అని' ఏర్పాటు చేసినట్లు టీవీకే వర్గాలు భావిస్తున్నాయి.

# మల్టీప్లెక్స్ టికెట్ ధరలపై సుప్రీంకోర్టు అసంతృప్తి

**– ధరలు తగ్గించకపోతే థియేటర్లు ఖాళీ అవుతాయని హెచ్చరిక**



న్యూఢిల్లీ, నవంబర్ 4, మన గళం, దేశవ్యాప్తంగా మల్టీప్లెక్సుల్లో సినిమా టికెట్లు, పాప్‌కార్న్, పానీయాల ధరలు అమాంతం పెరిగిపోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ధరలు అందరి సామర్థ్యానికి అందేలా ఉండాలి, లేని పక్షంలో ప్రేక్షకులు థియేటర్లకు రావడం మానేసి ఓటిటీలను ఆశ్రయించే పరిస్థితి వస్తుందని ధర్మాసనం హెచ్చరించింది. ఇప్పటికే సినిమా పరిశ్రమ ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో అధిక ధరలు మరింత నష్టాన్ని తెచ్చిపెట్టవచ్చని జస్టిస్ విక్రమ్ నాథ్ అభిప్రాయపడ్డారు. ఇటీవల కర్ణాటక ప్రభుత్వం మల్టీప్లెక్స్ టికెట్ ధరలను రూ.200కు పరిమితం చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణలో ధర్మాసనం మాట్లాడుతూ, నీరు, కాఫీ, పాప్‌కార్న్ వంటి సాధారణ వస్తువులకు అధిక ధరలు వసూలుచేయడం ప్రజలపై భారం మోపుతున్నట్టేనని వ్యాఖ్యానించింది. ధర్మాసనం ప్రత్యేకంగా పేర్కొంటూ, టికెట్ ధరలు మరియు థియేటర్లలో అమ్మే ఆహార ధరలు నియంత్రణలో ఉంటే పరిశ్రమకు మంచిదని, లేదంటే థియేటర్లు ఖాళీ కావాల్సి వస్తుందని స్పష్టం చేసింది. టికెట్ ధర రూ.200గా ఉండాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చి సినిమా చూడాలంటే ధరలు సహేతుకంగా ఉండాలని, లేకపోతే హాళ్లు వెలిసి పోవడం ఖాయమని ధర్మాసనం అభిప్రాయపడింది. పిటిషనర్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదిస్తూ, ధరలను నిర్ణయించడం మల్టీప్లెక్స్‌ల పరిధిలోనే ఉంటుందని, ఇందులో ప్రభుత్వ జోక్యం తగదని చెప్పారు. ఉదాహరణగా, హోటళ్లలో అధిక ధరలు వసూలు చేస్తే వాటిపై నియంత్రణ కోరరే, ఇదీ అలాంటిదేనని ఆయన వాదించారు. కౌంటర్ల వద్ద టికెట్ కొనుగోలుదారుల ఐడీ వివరాలు నమోదు చేయాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఆయన అమలు చేయడం సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు చాలా టికెట్లు ఆన్‌లైన్ ద్వారా అమ్ముడవుతున్నాయని, ఐడీ కార్డు చూపిస్తూ టికెట్ కొనడం ప్రాయోగికం కాదని పేర్కొన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పందిస్తూ, ప్రభుత్వం కేసులో గెలిస్తే అధికంగా వసూలు చేసిన డబ్బును ప్రేక్షకులకు తిరిగి చెల్లించే అవకాశం ఉండేందుకు హైకోర్టు ఆ నిబంధన పెట్టిందని వివరణ ఇచ్చారు. ఇరువైపుల వాదనలు విన్న సుప్రీంకోర్టు పిటిషన్‌పై నోటీసులు జారీ చేసింది. అయితే, హైకోర్టు విధించిన మధ్యంతర షరతులైన టికెట్ కొనుగోలుదారుల ఐడీ వివరాలు సేకరించే నిబంధనపై స్టే విధిస్తూ ఆదేశాలు ఇచ్చింది.

# బీహార్ తొలి విడత పోలింగ్‌కు రంగం సిద్ధం




పాట్నా, నవంబర్ 4 (మన గళం, బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత ప్రచారం మంగళవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ప్రచార గడువు ముగియడంతో రాజకీయ నేతల ప్రసంగాలు, ర్యాలీలు, రోడ్షోలు నిలిచిపోయాయి. అయినప్పటికీ, రాష్ట్ర రాజకీయ వాతావరణంలో ఉత్కంఠ మాత్రం పెరుగుతూ వచ్చింది. ఓటర్లను ఆకర్షించేందుకు ప్రధాన పార్టీలు అయిన జేడీయూ, ఆర్జేడీ, బీజేపీ, కాంగ్రెస్, ఎల్‌జేపీలు చివరి నిమిషం వరకు శక్తివంచన లేకుండా ప్రచారం సాగించాయి. రోడ్లపై ర్యాలీలు, వీధి సభలు, ఇంటింటి ప్రచారాలతో హోరాహోరీ పోటీ నెలకొంది. ఈ విడతలో బీహార్‌లోని 18 జిల్లాల్లో 121 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6న పోలింగ్ జరగనుంది. ఎన్నికల నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అవసరమైన ఎన్నికల సిబ్బంది మరియు భద్రతా బలగాలను పోలింగ్ కేంద్రాలకు తరలించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ అదనపు భద్రతా చర్యలు చేపట్టారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీడియో పర్యవేక్షణ, అదనపు సీసీ కెమెరాలు, శాంతిభద్రతల కోసం కేంద్ర సాయుధ దళాల నియామకం వంటి చర్యలు చేపట్టడం ద్వారా ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. బీహార్‌లో మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. తొలి విడతలో 121 స్థానాలకు నవంబర్ 6న, మిగిలిన 113 స్థానాలకు రెండో విడతలో నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 14న వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో మొదటి విడత ప్రాధాన్యత ఎంతగానో ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మొదటి విడతలో మంచి ఫలితాలు సాధించిన పార్టీకే రెండో విడత ప్రచారంలో అనుకూల వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నట్లు రాజకీయ నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో పెద్దల కోసం, అలాగే శారీరక వైకల్యం ఉన్న ఓటర్ల కోసం ప్రత్యేక ఓటు సదుపాయం అందించడం విశేషం. 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా అంగవైకల్యం ఉన్నవారు తమ ఇంటి వద్ద నుంచే ఓటు వేసే అవకాశాన్ని ఈసారి ఎన్నికల సంఘం కల్పించింది. ఈ సదుపాయాన్ని పెద్ద ఎత్తున వినియోగించుకునే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. జాతీయ స్థాయిలో కూడా బీహార్ ఎన్నికలు ప్రత్యేక దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర రాజకీయ సమీకరణాలపై ఈ ఫలితాలు చూపే ప్రభావం నేపథ్యంలో అన్ని పార్టీలు తమ ప్రతిష్టను పణంగా పెట్టాయి. తొలి విడత ప్రచారం ముగిసినా, బీహార్‌లో ఎన్నికల ఉత్సాహం మాత్రం అగ్రస్థాయిలోనే కొనసాగుతోంది. నవంబర్ 6 పోలింగ్ రాష్ట్ర భవిష్యత్తు రాజకీయ దిశను నిర్ణయించే కీలక దశగా మారనుంది.

## కార్తీక దీపోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలోని కేసీ కెనాల్ వినాయక ఘాట్ వద్ద బుధవారం జరగనున్న కార్తీక దీపోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్తీక దీపోత్సవం సందర్భంగా వేలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రజా సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ సూచించారు. ఘాట్ ప్రాంగణంలో తగిన లైటింగ్, వేదిక, సౌండ్ సిస్టం, తాగునీరు, పారిశుద్ధ్యం, గజ ఈతగాళ్లు వంటి భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ విషయాల్లో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సుందరమైన వాతావరణంలో కార్తీక దీపోత్సవం నిర్వహించేందుకు ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. అంతకుముందు కమిషనర్ క్యాంపు కార్యాలయంలో కార్తీకదీపం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా దేవనగర్ వైపు వెళ్లే సీసీ రహదారి పనులను పరిశీలించిన కమిషనర్, రోడ్డు ఇరువైపులా గ్రీనరీ నాటాలని, ఆక్రమణలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ గిరిరాజ్, గంగాధర్, ఏఈ భాను, తదితరులు పాల్గొన్నారు.

## రేపు వ్యాసరచన పోటీలు

మనగళం, కర్నూలు సిటీ : భారత రత్న డా. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని పరస్కరించుకుని ఆయన జీవిత చరిత్ర పై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ) భాషలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సబిహా పర్వీన్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కర్నూలు సిటీ లోని గడియారం హాస్పిటల్ సమీపానున్న ప్రభుత్వ మైనార్టీ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 6వ తేదీ గురువారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు హై స్కూల్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి విద్యార్థినీ విద్యార్థులు తమ పేర్లను జనాబ్. డా. శంషుద్దియన్ మొబైల్ నెంబర్. 9441761206 తెలియజేయాలని సూచించారు. విజేతలకు ఈ నెల 11వ తేదీన జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేస్తామన్నారు.

## కేశవరెడ్డిలో ఘనంగా జోనల్ క్రీడోత్సవాలు






8 కర్నూలు సిటీ : కర్నూలు నగరం లోని వెంకటరమణ కాలనీ కేశవరెడ్డి స్కూల్ లో మంగళవారం జోనల్ క్రీడోత్సవాలు ఘనంగా జరిగాయి. ఏడు బ్రాంచ్ లలోని 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థుల మధ్య అంతర్గత క్రీడా పోటీలు సాగాయి. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ కేశవరెడ్డిని చిన్నారులు వివిధ నృత్య గీతాలతో ఆహ్వానించిన తీరు ప్రేక్షకులను అబ్బురపరిచాయి. ముఖ్యంగా 150 మందితో జయహో నృత్యం ప్రదర్శన, ఐదు వందల మంది విద్యార్థులతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ స్థానిక వీక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యన్. కేశవరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువులతోపాటు క్రీడలకు కూడా ఉన్నత స్థానాన్ని ఇస్తున్నామనడంలో ఈ "క్రీడోత్సవాలే " నిదర్శనమన్నారు. విద్యార్థులు నిరంతరం చదువులే కాకుండా క్రీడలలో రాణించేలా వారి ప్రతిభను వెలికి తీసి "ఉత్తమ క్రీడాకారులుగా" తీర్చిదిద్దడంలో తమ పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. క్రీడోత్సవాలలో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులందరూ క్రీడాస్ఫూర్తితో తమ తమ ప్రతిభలను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. బి క్యాంప్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా నాయకులు రమణారెడ్డి అధ్యక్షతన, కాకతీయ పాఠశాలలో జిల్లా నాయకులు సాయి ఉదయ అధ్యక్షతన ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలోత్సవ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘుబాబు, ధనుంజయ, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు కల్పన, జయలక్ష్మి మాట్లాడుతూ సైన్స్ గురించి చాలా పరిశోధనలు, ప్రయోగాలు జరిగాక దేశం అన్నిరంగాలలో అభివృద్ధి సాధించిందని తెలిపారు. సర్ ఐజాక్ న్యూటన్, గెలిలియో, గురుత్వాకర్షణ శక్తిని కనుగొన్న తరువాతనే సైన్స్ శాస్త్రీయ రంగం లో ముందడుగు పడిందని, జవహర్ లాల్ నెహ్రూ తొలి ప్రధానిగా శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించారని గుర్తు చేశారు. చదువు భోదించే విద్యాలయాలను, సాంకేతిక విద్యాలయాలను ఆధునిక దేవాలయాలుగా పేర్కొన్నారని, అందుకే బాలల దినోత్సవం సందర్భంగా పోటీలు నిర్వహించామని అన్నారు. రాబోయే కాలంలో విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చడం కోసం బాలోత్సవ కమిటీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత కుమారి,




కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ రామస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోయల దృఢ సంకల్ప దీక్షను జయప్రదం చేయండి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలులో ఈనెల 10వ తేదీన చేపట్టనున్న వాల్మీకి బోయల దృఢ సంకల్ప దీక్షను జయప్రదం చేయాలని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు పిలుపునిచ్చారు. మోసపోయిన వాల్మీకి జాతి కొరకు 2025 మంది వాల్మీకి బోయలతో దృఢ సంకల్ప దీక్ష చేపడుతున్నామన్నారు. స్థానికంగా మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వాల్మీకి బోయలను ఎస్టీలుగా చేర్చుట గురించి 40 సంవత్సరాలు పైగా పోరాటం చేస్తున్నామని, ఇంతవరకు అ కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి వాల్మీకులు, బోయ ఎస్టీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, సెక్యూరిటీ రేజర్మెంట్ కల్పించాలని, ప్రతి నియోజకవర్గంలో వాల్మీకి బోయల భవనాలు నిర్మించాలని, వాల్మీకి కార్పొరేషన్ కు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు తమ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో ఏపీ వీబీఎస్ రాష్ట్ర కార్యదర్శి రామనాయుడు, జిల్లా అధ్యక్షులు అర్జున్, తాలూకా అధ్యక్షులు నరసింహులు, నాయకులు భీమన్న,మహేష్,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడవ వార్డులో కోటి సంతకాల సేకరణ

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా మంగళవారం కర్నూరు కార్పొరేషన్ పరిధిలోని మూడవ వార్డులో వైసీపీ నాయకులు కోటి సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమానికి హాజరైన వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, కర్నూల్ ఇంచార్జి ఎస్వీ మోహన్ రెడ్డి కూటమి సర్కార్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా మహిళ అధ్యకురాలు రేణుక, షరీఫ్, నరసింహులు యాదవ్, ఆనంద్ రెడ్డి,రియాజ్, నాయకులు. మధు, వహీద్, కుర్దుస్, అక్బర్, చాంద్,రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఊహించని మార్పు.. నేటి బంగారం ధరలు ఇవే

హైదరాబాద్, నవంబర్ 4, మనగళం,: పసిడి ప్రియులకు మరోసారి షాక్ ఎదురైంది. గత రెండు రోజులుగా ఊరట కలిగించిన బంగారం ధరల్లో ఇవాళ ఒక్కసారిగా మార్పు చోటు చేసుకుంది. అంతకు ముందు భారీగా తగ్గి స్థిరంగా కొనసాగిన పసిడి రేట్లు మంగళవారం మళ్లీ పెరిగాయి. ఈ క్రమంలో నవంబర్ 4వ తేదీన హైదరాబాద్ మార్కెట్లో 22, 24 క్యారెట్ల బంగారం రేట్లు ఎంత ఉన్నాయో చూద్దాం.బంగారం కొనుగోలు చేయాలనుకునే వారు ఎప్పటికప్పుడు ధరలు తెలుసుకుంటూ ఉండాలి. ఎందుకంటే బులియన్ మార్కెట్లో ధరలు రోజు రోజుకు మారుతూ ఉంటాయి. ఇటీవల కాలంలో పసిడి రేట్లు ఊహించని విధంగా మారిపోతున్నాయి. ఈ 2025 సంవత్సరంలో బంగారం ధరలు ఇప్పటికే 50 శాతం మేర పెరిగాయి. కొత్త గరిష్ఠాలను తాకిన తర్వాత మళ్లీ కొంత వెనక్కి వచ్చాయి. దీంతో కొనుగోలుదారులు తాత్కాలికంగా ఊపిరి పీల్చుకున్నారు. అంతర్జాతీయ రాజకీయాలు, వాణిజ్య అంశాలు, అమెరికా సుంకాలు, ఫెడ్ నిర్ణయాలు, దేశీయ గిరాకీ %-% ఇవన్నీ బంగారం ధరలపై నేరుగా ప్రభావం చూపిస్తుంటాయి. రెండు రోజుల క్రితం దేశీయ మార్కెట్లో బంగారం ధరలు తగ్గి ఊరట కలిగించగా, ఆ తర్వాత రోజు మార్పులేకుండా కొనసాగాయి. ఇక ధర తగ్గుతుందనుకున్న సమయానికే ఇవాళ ధరలు మళ్లీ ఎగబాకాయి. హైదరాబాద్‌లో బంగారం రేట్లు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో రెండు రోజుల తర్వాత పసిడి ధరలు పెరిగాయి. ఆదివారం భారీగా తగ్గిన ధరలు సోమవారం స్థిరంగా ఉండగా, మంగళవారం ఉదయం ఒక్కసారిగా పెరిగాయి.

## ఆదోని ఏరియా ఆసుపత్రిలో ఉన్న అంబులెన్స్‌లను మెయింటెనెన్స్ చేయడానికి అనుమతి ఇవ్వండి: భగత్ సింగ్ ఫౌండేషన్

మనగళం,, ఆదోని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దాతల సహకారంతో ఇచ్చిన అంబులెన్స్‌ను భగత్ సింగ్ సుందరయ్య ఫౌండేషన్ మెయింటెన్ చేయడానికి సిద్ధంగా ఉందని తమ కప్పగించాలని కోరుతూ హాస్పిటల్ అధికారికి వినతిపత్రం అందించారు భగత్ సింగ్ సుందరయ్య ఫౌండేషన్ నాయకులు. భగత్ సింగ్ సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ యం.తాహేర్ వలి మాట్లాడుతూ... ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రెండు అంబులెన్సులను గతంలో ప్రజలకు సేవలు అందించడం జరిగింది. ప్రస్తుతం అంబులెన్స్ లనుంచి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పేదలకు సేవలు అందించడం లేదు భగత్ సింగ్ సుందరయ్య ఫౌండేషన్ కు ప్రభుత్వం అనుమతి ఇస్తే మెయింటెనెన్స్ చేస్తూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటున్నాము. వెహికల్ కు సంబంధించిన ఇన్సూరెన్స్ , పాసింగ్ మరియు చిన్న చిన్న రిపేర్లు చేయించుకొని వాహనాలకు ఏదైనా జరిగితే పూర్తి బాధ్యత భగత్ సింగ్ సుందరయ్య ఫౌండేషన్ భరిస్తుందని అగ్రిమెంట్ రాసి ఇవ్వటానికి మేము సిద్ధముగా ఉన్నాము అని అన్నారు. ప్రజలకు మరింత సేవలు అందించాలన్న



దృక్పథంతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇబ్బందులలో ఉన్న పేదలకు మరింత సేవలో అందించడానికి ప్రభుత్వం అనుమతి కొరకు కోరుచున్నాము అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రామాంజనేయులు, పవన్, అంజి, మోహన్, లక్ష్మన్న, బీరప్ప, గాదిలింగ, మల్లికార్జున, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

## కోడుమూరు నందు కూలిన మట్టిమిద్దే, చేనేత కార్మికునికి తృటిలో తప్పిన ప్రమాదం



మన గళం కోడుమూరు: కోడుమూరు మండల కేంద్రంలో ఓ మట్టిమిద్దే కూలడంతో చేనేత కార్మికుడు బండా రవి ప్రాణాలకు ముప్పు తప్పింది. మండల కేంద్రంలోని మెయిన్ బజార్ ఆంజనేయస్వామి గుడి వీధిలో సోమవారం రాత్రి తుఫాను వల్ల కురుస్తున్న వర్షాలకు మట్టి మీదే బాగా తడిసిపోయింది. మంగళవారం మధ్యాహ్నము ఒంటిగంట సమయంలో మట్టి మిద్దె శబ్దం రావడంతో మగ్గం నేత నేస్తున్న కార్మికుడు పక్కకు రావడంతో ఒక్కసారిగా మిద్దె కూలిపోవడంతో మగ్గం మీద ఉన్న ముడి సరుకులు, పట్టు జరీ సటలు జాకార్టు పింజర కుంట పట్టు చీరలు మట్టిలో కలిసిపోయినాయి ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు జి.పి వీరన్న, ఎస్ గంగాధర్ సందర్శించి రవి కుటుంబాన్ని పరిశీలించగా హౌస్ నెంబర్. 7/40.%ూ% గత కొన్ని సంవత్సరాలుగా నాలుగు మగ్గాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. ఒక్కసారిగా మట్టి మీద కూలడంతో ఆ కుటుంబానికి తీరని నష్టం వాటిల్లిందని దాదాపుగా రెండు లక్షల రూపాయలు నష్టపోయానని బండా రవి ఆవేదన చెందారు. చేనేత జిల్లా నాయకులు ఈ సందర్భంగా జి.పి. వీరన్న మాట్లాడుతూ నష్టపోయిన చేనేత కుటుంబానికి వెంటనే ప్రభుత్వం గృహము నిర్మించి, కొత్త మగ్గాలు ఏర్పాటు చేసుకొనుటకు బ్యాంకు రుణాలు ప్రభుత్వం సాయం అందించి ఈ చేనేత కుటుంబానికి ఆదుకోవడం అవసరంఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కె శేఖర్, ఎన్ వెంకటేష్, బండ నాగరాజు, భాష పాల్గొన్నారు

# కోడుమూరు మండలంలోని ప్యాలకుర్తి గ్రామంలో కంది పంటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం





మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలోని ప్యాలకుర్తి గ్రామంలో కంది పంటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించబడినది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంది పంటలో పురుగును గమనించడం జరిగినది పచ్చ పురుగు కానీ లద్దె పురుగు కానీ తక్కువ మోతాదులో ఉందన్నందున రైతులు ఖరీదైన మందులు స్ప్రే చేయకుండా పెట్టుబడి తగ్గించుకోవాల్సిందిగా రైతులకి తెలియజేశారు అలాగే పచ్చపరుగుల, లద్దె పురుగు కొరకు ఎకరాకు 100 గ్రామ్స్ ఇమామిక్టన్ బెంజోడు మరియు 250 ఎశ్రీ% ఎకరాకి స్ప్రే చేసుకున్న ఎడల గూడ తో సహా కంట్రోల్ అవుతుందన్నారు కంది పంటలో 13 -0 -45, రకం మైక్రో న్యూట్రియెంట్ ఎకరాకు కేజీ చొప్పున స్ప్రే చేసుకున్న ఎడల పూత రాలకుండా కాయ నాణ్యత వస్తుందని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు అలాగే

కంది లో ఎక్కడైనా ఎండు తెగులు కనిపించిన ఎడల కాపర్ ఆక్సి క్లోరైడ్ ఎకరాకి 500 గ్రాములు డ్రెంచింగ్ చేసుకోవాల్సిందిగా సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ షేరు ఆల్‌టైమ్ హై

ముంబై, నవంబర్ 4, మన గళం :స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేరు అదరగొట్టింది. సరికొత్త గరిష్ట స్థాయిని తాకుతూ ఇన్వెస్టర్లకు భారీ లాభాలను అందించింది. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు షేరు ఈరోజు కూడా పాజిటివ్ మూడ్‌లోనే కొనసాగుతోంది. రెండో త్రైమాసిక (జూలై%-%సెప్టెంబర్) ఫలితాలు రానున్న నేపథ్యంలో మార్కెట్‌లో ఎస్‌బీఐపై భారీ ఆశలు నెలకొన్నాయి. ఈ అంచనాలే షేరు ధరను కొత్త ఎత్తులకు తీసుకెళ్లాయి. గత ట్రేడింగ్ సెషన్‌లో ఎస్‌బీఐ షేరు 2 శాతం కంటే ఎక్కువ లాభపడి రూ.953.40 వద్ద సరికొత్త ఆల్‌టైమ్ హైని తాకింది. ఈ స్థాయి ఇప్పటివరకు ఎప్పుడూ నమోదు కాలేదు. నవంబర్ 4న బ్యాంకు క్యూ2 ఫలితాలను ప్రకటించనుండగా, ఈ నేపథ్యంలో మార్కెట్‌లో ఎస్‌బీఐ షేరు కొనుగోళ్లు పెరిగాయి. లాభాల అంచనాలు, స్థిరమైన వృద్ధి దిశలో బ్యాంకు అడుగులు, రుణాల పెరుగుదల వంటి అంశాలు ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని మరింతగా పెంచాయి. గత ఆరు నెలల్లో ఈ షేరు దాదాపు 20 శాతం లాభాన్ని అందించింది. అంటే ఎస్‌బీఐలో పెట్టుబడి పెట్టిన వారికి మంచి రాబడి దక్కింది. ఈ కాలంలో బ్యాంకింగ్ రంగం మొత్తం ర్యాలీ చేస్తుండగా, ఎస్‌బీఐ ముందంజలో నిలిచింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో విదేశీ పెట్టుబడుల పెంపు పట్ల మార్కెట్‌లో చర్చలు చెలరేగుతున్నాయి. ఈ అంశం కూడా షేరు ధరపై సానుకూల ప్రభావం చూపింది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలను వేగవంతం చేయాలని భావిస్తోంది. విదేశీ పెట్టుబడులను పెంచి ప్రభుత్వ బ్యాంకులకు మరింత ఆర్థిక బలం చేకూర్చే యోచనలో ఉంది. ప్రస్తుతం ఉన్న పరిమితికి బదులుగా, ప్రభుత్వ బ్యాంకుల్లో 49 శాతం వరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించే ఆలోచన జరుగుతోంది. ఇది అమలు అయితే, ప్రభుత్వ బ్యాంకులకు గేమ్‌చేంజర్‌గా మారే అవకాశం ఉంది. దేశంలో ప్రస్తుతం 12 ప్రభుత్వ బ్యాంకులు ఉన్నాయి. వీటిలో కేంద్రం అధిక వాటాలను కలిగి ఉంది. ఈ బ్యాంకులలో ఎస్‌బీఐ ప్రధాన పాత్రలో ఉంది. డిజిటల్ లావాదేవీలు, రుణాల వృద్ధి, డిపాజిట్ల పెరుగుదల, రిటైల్ సెక్టార్ ప్రదర్శన కలసి బ్యాంకు స్థాయిని మరింత బలపరిచాయి. ఫలితాల ముందు ఇన్వెస్టర్లు షేరుపై విశ్వాసం చూపుతుండటంతో మార్కెట్‌లో దాని విలువ మరింత పెరిగింది. మొత్తం మీద, ఎస్‌బీఐ షేరు ప్రస్తుతం రికార్డు స్థాయిలో ట్రేడ్ అవుతోంది. క్యూ2 ఫలితాలు ఎలా ఉంటాయన్నది మార్కెట్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఫలితాలు అంచనాలకు మించి ఉంటే, షేరు మరోసారి కొత్త హైని తాకే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు

# అంగన్వాడి అక్క చెల్లెమ్మల హక్కులకై సీఐటీయు మరో పోరాటానికి సిద్ధం

**– సీఐటీయు పట్టణ అధ్యక్షులు నక్కి శ్రీకాంత్.**



మన గళండోన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలీచాలని జీతాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్న అంగన్వాడి అక్క చెల్లెమ్మల హక్కుల సాధనకై అంగన్వాడి వర్కర్స్ పై పని భారానికి వ్యతిరేకంగా వారి సాధనకై సిఐటియు మరో సుదీర్ఘ పోరాటానికి సిద్ధమవుతుందని సిఐటియు పట్టణ అధ్యక్షులు నక్కి శ్రీకాంత్,మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేబా రాణి తెలిపారు.మంగళవారం ఐసిడిఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈనెల 17,18 తేదీలలో బేతంచర్ల లో జరుగు సిఐటియు జిల్లా మహాసభ లకు అధిక సంఖ్యలో అంగన్వాడి వర్కర్స్ పాల్గొనాలని సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి అక్కచెల్లెళ్లకు చాలీచాలని జీతాలు చెల్లిస్తూ వారి నుంచి శ్రమ దోపిడి చేస్తున్నాయని వారన్నారు అనేక రకాల యాప్ లు పెట్టడంతో నెట్వర్క్ లు పనిచేయక మానసికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గర్భిణీ స్త్రీలను మొదలుకొని పసిపిల్లల వరకు వారి ఆలనా పాలన చూస్తూ పౌష్టికాహారం అందిస్తూ ఎవరూ చేయలేని సేవలను అందిస్తున్న అంగన్వాడి అక్క చెల్లెమ్మల జీవితాలు దుర్భరంగా తయారయ్యాయని వారు తెలిపారు అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని 45 రోజులపాటు పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించడం జరిగిందని గత ప్రభుత్వం అంగన్వాడీల ఉద్యమాన్ని మార్చడానికి అనేక ప్రయోగాలు చేయడంతో పాటు భయభ్రాంతులకు గురి చేయడం ఎప్పుడూ లేని విధంగా యస్మా చట్టాన్ని ప్రయోగించిన అదరక బెదరక వెనుకడుగు వేయని అంగన్వాడి అక్క చెల్లెమ్మలు ఉద్యమాన్ని నిర్వహిస్తే వారి డిమాండ్స్ ను పరిష్కరిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు వారన్నారు ఎన్నికల ముందు నంద్యాల జిల్లా ఆర్లగడ్డ కు వచ్చిన నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను అంగన్వాడి వర్కర్స్ వారి సమస్యలు తెలియజేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరిస్తామని బహిరంగ సభ సాక్షిగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచిన అంగన్వాడి అక్క చెల్లెలు ఎదుర్కొంటున్న ఏ ఒక్క సమస్యలను కూడా పరిష్కరించడానికి మొగ్గు చూపకపోవడం చాలా దుర్మార్గమని వారన్నారు అంగన్వాడి అక్క చెల్లెమ్మలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుంటే వారి ఉద్యమం ఏ విధంగా ఉంటాదో ఆనాడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి బషీర్ బాగ్ పోరాటం బాగా తెలుసు అని వారు గుర్తు చేసారు ఇప్పటికైనా అంగన్వాడి వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని లేనియెడల అంగన్వాడి అక్క చెల్లెమ్మల హక్కుల సాధనకై వారు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి సిఐటియు జాతీయ స్థాయిలో మరో పోరాటానికి సిద్ధమవుతుందని వారి ఉద్యమ కార్యచరణ నిర్వహించడానికి ఈనెల 17, 18 తేదీలలో బేతంచెర్ల లో జరగబోయే సిఐటియు జిల్లా మహాసభలు వేదిక కాబోతున్నాయని,ఈ మహాసభల్లో అధిక సంఖ్యలో అంగన్వాడి వర్కర్స్ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు జయలక్ష్మి, సుమలత,రమ్మద్వి,ఉస్సేన్ బీ,సులోచన, సుభద్ర, మహేశ్వరి, బి బి తదితరులు పాల్గొన్నారు.

## భాగవత శ్రవణం మోక్షదాయకం



మనగళం, ఓర్వకల్లు : భాగవత కథా శ్రవణం మోక్షదాయకమని, ఆంధ్రుల పుణ్యఫలం వలన భాగవతం మనకు తెలుగు భాషలో లభించిందని తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచారపరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించే నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. అనంతరం ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ భక్తుడి లక్షణాలు, భక్తిమార్గం గురించి వివరించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కె. శ్రీనివాసులు, గ్రామ పెద్దలు దుగ్గపూడి నాగిరెడ్డి, రాజశేఖర్ చౌదరి, ధర్మప్రచారమండలి సభ్యులు ఆరవీటి రమేశ్ శెట్టి, భజన మండలి అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం ఏర్పాట్ల పై సమీక్ష





మనగళం శ్రీశైలం : నవంబరు 5 నాటి కార్తీకపౌర్ణమి మరియు నవంబరు 14నాటి కోటిదీపోత్సవ ఏర్పాట్లపై కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ఈ రోజు ( 04.11.2025) సమీక్షించారు. అన్ని శాఖల అధిపతులు, అన్ని విభాగాల పర్యవేక్షకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ కార్తీకపౌర్ణమినాడు (05.11.2025) భక్తులరద్దీ అధికంగా ఉంటుందన్నారు. ఇప్పటికే నిర్ణయించిన ప్రణాళికలను అనుసరించి దర్శన క్యూలైన్లను నిర్వహించాలన్నారు. క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్లలో తొక్కిసలాట, తోపులాటలు లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అందరూ కూడా సమాచార వినిమయ లోపం లేకుండా సమిష్టిగా పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. అదేవిధంగా వాహనాల క్రమబద్దీకరణకు కూడా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యభద్రతా అధికారిని అదేశించారు. ఈ విషయమై స్థానిక పోలీసుశాఖ వారి పూర్తి సహాయ సహకారాలు పొందాలన్నారు. అదేవిధంగా కార్తీకపౌర్ణమిరోజు భక్తులు పుణ్యస్నానాలకు అధిక ప్రాధాన్యత ఇస్తారన్నారు. పాతాళగంగ ఘాట్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు.ప్రసాదాల విక్రయకేంద్రం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రసాదాలు అందజేత ఉండాలన్నారు. అన్నప్రసాదాలవితరణను త్వరగా ప్రారంభించాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా కార్తీకపౌర్ణమినాటి జ్వాలాతోరణోత్సవంలో భద్రతాపరంగా అవసరమైన ముందస్తు జాగ్రత్తలన్నీ తీసుకోవాలన్నారు. జ్వాలాతోరణోత్సవం సమయంలో రెండెంచల బ్యారికేడింగ్ వ్యవస్థ ఉండాలన్నారు. జ్వాలాతోరణోత్సవాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డీ స్క్రీన్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్తీక పౌర్ణమినాడు జరిగే లక్షదీపోత్సవం %-% పుష్కరిణి హారతి కార్యక్రమాలలో కూడా అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నవంబరు 14న జరుగనున్న కోటిదీపోత్సవ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ ఏర్పాట్లన్నీ కూడా ప్రణాళికబద్దంగా ఉండాలన్నారు. కాగా దీపోత్సవానికి అవసరమైన పూజా సామాగ్రిని దేవస్థానమే సమకూరుస్తుందన్నారు. కాగా కోటిదీపోత్సవంలో పాల్గొనదలచిన భక్తులు తేది : 12.11.2025 సాయంకాలం గం.5.00ల వరకు దేవస్థాన కార్యాలయంలోని ప్రజాసంబంధాల విభాగంలో వారి పేర్లను నమోదు చేసుకోవచ్చునన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

“ద్వేషం రాజకీయ ఆయుధమైంది – ప్రజాస్వామ్యానికి నెమ్మది విషం”

నవంబర్ 4 – డిజైనర్ టెక్ గురు ప్రతినిధి:

రాజకీయాలు ఒకప్పుడు ప్రజల సమస్యలు, అభివృద్ధి, విధానాలపై చర్చ జరిగే వేదిక. నేటి పరిస్థితిని చూస్తే ఆ వేదిక ద్వేష ప్రదర్శనశాలగా మారిపోయినట్లు అనిపిస్తుంది. నాయకులు ఒకరిని ఒకరు అవమానించే పదాలు, సోషల్ మీడియాలో వైరల్ అయ్యే చేదు వ్యాఖ్యలు, ట్రోలింగ్ ద్వారా ప్రజలను రెచ్చగొట్టే ప్రచారం ఇవన్నీ ఇప్పుడు కొత్త రాజకీయ సంస్కృతిలా మారిపోయాయి. ఒకప్పుడు ప్రజలు వాదనలను విన్నారుబీ ఇప్పుడు దూషణలను వినడానికి బలవంతం చేయబడుతున్నారు. ఇది కేవలం రాజకీయ దిగజార్పు కాదు. ప్రజాస్వామ్యానికి నెమ్మదిగా వ్యాపించే విషం.

ప్రజాస్వామ్యంలో అభిప్రాయ భేదం సహజం. వేర్వేరు భావాలు, సిద్ధాంతాలు ఉన్నందుకే ప్రజాస్వామ్యం విలువైనది. కానీ అభిప్రాయం వ్యక్తం చేసే స్వేచ్ఛను ఇప్పుడు ద్వేషం పుట్టించే హత్యాయుధంగా మార్చేశారు. రాజకీయ పార్టీలు ఓట్లు తెచ్చుకోవడంలో మతం, జాతి, భాష, ప్రాంతీయతలను అస్త్రాలుగా ఉపయోగిస్తున్నాయి. ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం, ఒక వర్గాన్ని మరో వర్గంపై రెచ్చగొట్టడం ు ప్రచార వ్యూహాలుగా మారిపోయాయి. ద్వేషం వ్యాప్తి రాజకీయ లాభాలు తెస్తే, ప్రేమ, శాంతి, సహనం ు ఓట్ల మోతాదుకు తగ్గట్లేదేమో!

టెలివిజన్ డిబేట్లను చూస్తే స్పష్టమే సమస్యల పరిష్కారం కన్నా, వాదం  దాడి, అరుపులు, అవమానాలు ఎక్కువ. ఛానెల్స్ కూడా తమ రేటింగ్‌లు పెంచుకునేందుకు ఈ విష సంస్కృతిని పెంచుతున్నాయి. నిన్నటి వరకు సమాజానికి ఆదర్శంగా ఉన్న నాయకులు, నేడు సోషల్ మీడియా ట్రెండ్స్ కోసం తమ మాటల్లో సంస్కారం, నియంత్రణ అన్నింటిని కోల్పోతున్నారు. వినేవారికి అసహ్యం కలిగించే భాష, నేటి రాజకీయ సంభాషణకు ఆభరణంగా మారింది అనేంతగా పరిస్థితి దిగజారింది.

సోషల్ మీడియా పరిస్థితి మరింత ప్రమాదకరం. ఇక్కడ విషం వైరల్ అవ్వడానికి ఒక నిమిషమే చాలదు. ఫేక్ న్యూస్, ఎడిట్ చేసిన వీడియోలు, ట్రోల్స్ సైన్యం ఇవి ప్రజల మనసుల్లో భయాలు, అభ్యంతరాలు, ద్వేషాలు నింపడానికి ఆయుధాలుగా ఉపయోగపడుతున్నాయి. ఒక పోస్టు చూసి వెంటనే ఒక వర్గం ఇంకొక వర్గంపై కోపంతో రగులుతుంది. పక్కన ఉన్న మనిషిని మనిషిగా కాకుండా ఒక “గ్రూప్”, “కులం”, “మతం”, “పార్టీ అనుచరుడు”గా చూడటం మొదలైంది. ఈ పరిస్థితి మానవత్వాన్ని రాజకీయాల్లో బలి చేస్తోంది.

ద్వేష రాజకీయం ఉందని నిన్నటి మాట కాదు, కానీ ఇదంతగా బహిరంగంగా ప్రదర్శింపబడటం మాత్రం ఇటీవలి సంవత్సరాల్లోనే పెరిగింది. పాత రాజకీయ నాయకులు ప్రత్యర్థులపై ఘాటు విమర్శలు చేయేవారు, కానీ భాషలో ఒక నీతి, పరిమితి ఉండేది. ఇప్పుడు ఆ పరిమితి పూర్తిగా అదృశ్యమయింది. పిల్లలు కూడా వినకూడని పదాలు రాజకీయ వేదికలపై వినిపిస్తున్నాయి. ఒక నాయకుడిపై చిన్న విమర్శ వచ్చినా, అతని కుటుంబం, స్వభావం, వ్యక్తిత్వం, వ్యక్తిగత జీవితంపై దాడులు చేయడం సాధారణమైపోయింది. ఇది నాయకుల చిన్నదనం మాత్రమే కాదు. రాజకీయాల నైతికత పతనం.

ఈ విష సంస్కృతిని ఆపడం చాలా కష్టం అనిపించినా, అసాధ్యం కాదు. మొదటగా రాజకీయ నేతలు తమ భాషకు బాధ్యత వహించాలి. “మాటలు ఆయుధాలుగా కాదు. ఆలోచనలుగా వాడాలి” అనే విలువ మళ్లీ తీసుకురావాలి. మీడియా కూడా రెచ్చగొట్టే డిబేట్లతో కాకుండా, నిజాన్ని బయటపెట్టే చర్చలు నిర్వహించాలని బాధ్యత వహించాలి. ప్రజలు కూడా తమకు వచ్చే సమాచారాన్ని అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాలి.. వినే ముందు విచారించాలి, షేర్ చేసే ముందు పరిశీలించాలి.

అభిప్రాయ భేదం సర్వసాధారణం  కానీ అభిప్రాయాల పేరుతో విభేదాలు రెచ్చగొట్టడం ప్రజాస్వామ్య హత్య. వాదనలను గెలవడం గొప్ప విషయం కాదుబీ వాదనల ద్వారా మనసులను గెలవడమే ప్రజాస్వామ్య నిజమైన విజయము. ప్రజాస్వామ్యం శక్తివంతం కావాలంటే, మనం ద్వేషం కాకుండా పరస్పర గౌరవం పెంచాలి. అభివృద్ధిపై పోటీ తప్పే లేదు.. కానీ దూషణలో పోటీ అర్థరహితం.

చివరగా%ొ% మనం ఏ తరహా రాజకీయాలను కోరుకుంటున్నాం? ప్రజలను రగిలించే, విభజించే నాయకులా? లేక సమస్యలు పరిష్కరించే, ఐక్యత కాపాడే నాయకులా? ద్వేషంతో ఓట్లు రావచ్చు కానీ దేశం ముందుకు పోవదు. అందుకే నేటి పరిస్థితిలో ఒక పెద్ద సందేశం అవసరం:

“రాజకీయాల్లో మాటలు కాదు.. మనసులు గెలుచుకోవాలి. ద్వేషం కాదు. దిశ చూపే నాయకత్వం కావాలి.

# 29 లక్షల 30 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కె.ఈ. శ్యామ్ కుమార్





మనగళం, పత్తికొండ నియోజకవర్గానికి చెందిన పత్తికొండ, మద్దికేర, తుగ్గలి, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలకు చెందిన పలు లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీ కే.ఈ. శ్యామ్ కుమార్ గారు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను పంపిణీ చేశారు. ఈరోజు పత్తికొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మొత్తం 38 మంది లబ్ధిదారులకు రూ.29,30,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గారు స్వయంగా అంజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి, ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ,“పేదవాళ్లు అనారోగ్యానికి గురైనప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అండగా నిలుస్తున్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందుతోంది,” అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిపొందిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజాహిత చర్యలను అభినందించారు.

# నాణ్యమైన భోజనం అందించాలి



**– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

మనగళం, ఎమ్మిగనూరు : అన్న క్యాంటీన్ లలో ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనాన్ని ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశించారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణం, సోమప్ప సర్కిల్ సమీపములో ఉన్న అన్న క్యాంటీన్ ను ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డితో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ల ద్వారా అందచేస్తున్న భోజనం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు. అక్కడే భోజనం చేస్తున్న  ఎమ్మిగనూరు చిన్న కమేలి విధికి చెందిన వలి బాషా, మహబూబ్ బాషా లతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి రోజు ఇక్కడికి వచ్చి భోజనం చేస్తారా? భోజనం రుచిగా ఉంటుందా? సరిపోయేంత భోజనం పెడుతున్నారా? క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుతారా? తదితర విషయాలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ నేరుగా భోజనం వండిస్తున్న ప్రదేశం వద్దకి వెళ్ళి అన్నం, పప్పు, సాంబార్, కర్రీ లను పరిశీలించారు. అక్కడే ఉన్న అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ వచ్చిన ప్రజలకు సరిపోయేంత భోజనం పెడుతున్నారా? మధ్యాహ్నం భోజనం ఏ సమయానికి ఇక్కడికి వస్తుంది? ప్రతి రోజు ఎంతమంది భోజనం చేస్తున్నారు? కర్రీ సరిపోతుందా? సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నారని, ఇదే విధంగా కొనసాగించాలని కలెక్టర్ అన్న క్యాంటీన్ సిబ్బందికి సూచించారు.

# ద్రోణాచలం సేవాసమితి ఆధ్వర్యంలో 122వ ఆత్మబంధు అంత్యక్రియ



మన గళండోన్ గుంతకల్లు నుండి ప్రశాంతి వెళ్లే రైలు నుండి  లింగనేని దొడ్డి దగ్గర ప్రమాద వాశాత్తు ట్రైన్ లో నుండి కాలుజారి పడిపోయి చనిపోయాడు రైల్వే పోలీస్ వారు  తన దగ్గర ఎటువంటి ఆధార్ కార్డు గాని తనకు సంబంధించిన గుర్తింపు పేపర్లు గాని లేనందువలన తను ఒక అనాథ యాచకుడు అని గుర్తించి మృతదేహన్ని పోస్టుమార్టం చేయించి  అతని అంత్యక్రియలు చేయమని ద్రోణాచలం సేవాసమితి వారికి కోరగా చనిపోయిన వ్యక్తి ని హిందూ సాంప్రదాయ పద్ధతిలో హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది. ఈ పుణ్య కార్యక్రమమునకు అయిన ఖర్చు మొత్తం డోన్ వై.సి.పి నాయకుడు మల్యాల శ్రీనివాస రెడ్డి   భరించారు ఈ కార్యక్రమం లో ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖాన రాజా,రసూల్,మరియు డోన్ రైల్వే జిఆర్పీ హెడ్ కానిస్టేబుల్ మధు సుధాకర్,పోలీస్ కానిస్టేబుల్ రాజశేఖర్ లు పాల్గొన్నారు.

# వైద్య సేవలు బాగా అందుతున్నాయా ?

**– ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో మాట్లాడిని కలెక్టర్ సిరి**





మనగళం, ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మంగళవారం  కర్నూలు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వార్డులను పరిశీలించిన కలెక్టర్ రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు బాగా అందుతున్నాయా ? అని ఆరా తీశారు. వైద్య సేవలు బాగున్నాయని రోగులు చెప్పండంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా చిన్నపిల్లల వార్డు, ఆప్తమాలజీ (కంటి) ఓపీ విభాగం, రేడియాలజీ విభాగం, అత్యవసర విభాగం, గైనిక్ వార్డు, ఫాలోఅప్ ఓపి విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యసేవలు, భోజనం, పరిశుభ్రత, సిబ్బంది ప్రవర్తన వంటి అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ, జనరల్ సర్జరీ వార్డు, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ వార్డు ను పరిశీలిస్తూ అక్కడే ఉన్న పేషెంట్ బంధువులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా అవసరం ఉంటే వైద్యులను పిలిస్తే వెంటనే స్పందిస్తున్నారా? వార్డులో రోజుకి ఎన్ని సార్లు వైద్యులు సందర్శిస్తున్నారు? పేషెంట్ లను బాగానే చూసుకుంటున్నారా? టాయిలెట్ మెయింటెనెన్స్ ఎలా ఉంది? ఏమైనా పరీక్షలకు, మందులకు బయటికి రాసి పంపిస్తున్నారా? డబ్బులేమైనా అడుగుతున్నారా?? సిబ్బంది ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. వైద్య సేవలు బాగున్నాయని, మందులకు బయటికి పంపడం లేదని పేషెంట్ బంధువులు కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు తహసీల్దార్ శేషఫణి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం లాభదాయకం



**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల : ప్రకృతి వ్యవసాయం లాభదాయకం అని, ఈ విధానం అవలంభించి తమ పంటల దిగుబడులకు తామే ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్ లో డీపీఎంఎంయూ ఆధ్వర్యంలో జరుగుతున్న టీ%-%ఐసీఆర్పీ ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతులు మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఒక లక్ష ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం విస్తరింపజేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం, వ్యవసాయ శాఖలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 50 వేల మంది రైతులు మాత్రమే పాక్షికంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభిస్తుండగా, పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు 6,000 మంది ఉన్నారని వివరించారు. ప్రకృతి వ్యవసాయం విస్తరణలో మహిళా సంఘాల పాత్ర అత్యంత కీలకం అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో రైతులను ప్రేరేపిస్తూ, సహకార వ్యవస్థల ద్వారా పద్ధతుల అమలులో ముందుండాలని సూచించారు. ఇంటి వద్ద కిచెన్ గార్డెన్లు, అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలల్లో పెరటి తోటలు ఏర్పాటు చేసి, భావితరాల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని టీ%-%ఐసీఆర్పీలకు కలెక్టర్ సూచించారు. ప్రతి టీ%-%ఐసీఆర్పీ ఒక ఆదర్శ రైతుగా ఎదిగి, ఇతరులను ప్రకృతి వ్యవసాయం వైపు మార్చేలా ప్రేరేపించాలన్నారు. పురుగు తెగుళ్ల నివారణకు రసాయనాల బదులు కషాయాలు వాడాలని, యూరియా%-%డీఏపీ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. అలాగే, గట్లపై చెట్లను నాటి పర్యావరణ సమతౌల్యం కాపాడాలని పేర్కొన్నారు. మొక్కలకు అవసరమైన పోషకాలు సమతుల్యంగా అందించాలని, 365 రోజుల పాటు పంట వైద్యాన్ని పాటించడం ద్వారా భూసారం పెంచవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్కరి చేత సాధ్యమేనన్నారు. అందరూ నైపుణ్యం కలిగిన రిసోర్స్ పర్సన్లుగా ఎదిగి, ఏపీసీయన్ఫ్ ప్రాజెక్టు లక్ష్యాలను నెరవేర్చాలని, రైతు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎంసీ. మద్దిలేటి, డీపీఎం శ్రీనివాసులు, ఏడీపీఎం అబ్దుల్ సలాం, జిల్లా ఎన్ఎఫ్ఏలు, డీటీటీలు, టీ%-%ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి

మనగళం, నంద్యాల: ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్మన్) క్రింద గిరిజన గూడాల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో కలెక్టర్ పీఎం జన్మన్, ధర్తి ఆబా జంజాటియా గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పీఎం జన్మన్ కింద మొత్తం 556 ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా, ఇప్పటివరకు 18 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయన్నారు. గ్రౌండింగ్‌లో ఉన్న 281 ఇళ్లు, ఇంకా ప్రారంభించని 257 ఇళ్లను వెంటనే ప్రారంభించి, మార్చి 31వ తేదీ నాటికి అన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ హౌసింగ్ పీడిని ఆదేశించారు. కపిలేశ్వరం నుండి జనాలగూడెం వరకు 7.1 కిలోమీటర్ల రహదారి నిర్మాణం నాణ్యతతో డిసెంబరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. వెలుగోడు, కొట్టాలచెరువు, భైర్లుటి గూడెలలో కేటాయించిన వసతి గృహాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటి కనెక్షన్లు అవసరమైన చోట ఇవ్వాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను, అలాగే సెల్ టవర్‌ల ఏర్పాటు కోసం అనువైన స్థలాలను గుర్తించాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ధర్తి ఆబా జంజాటియా గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద గులాంఅలియాబాద్ తాండా, రాళ్లకొత్తూరు గ్రామాలకు 116 ఇళ్లు కేటాయించబడ్డాయని, వాటి నిర్మాణాన్ని కూడా వేగంగా పూర్తి



చేయాలని సూచించారు. అదే

విధంగా 7 సీసీ రోడ్లు, వాటర్ సప్లై, విద్యుత్ కనెక్షన్లు వంటి మౌలిక పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ కార్డులకు సంబంధించి జిల్లాలో ఇంకా 1,779 కార్డులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని 15 రోజుల్లోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పీఎం ఉజ్వల యోజన కింద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, గిరిజన గూడాల్లోని అందరికీ గ్యాస్ కనెక్షన్లు అందించాలన్నారు. భైర్లూటి గూడెం, గులాంఅలియాబాద్ తాండాలలో ఏర్పాటైన నైపుణ్య కేంద్రాల ద్వారా యువతకు ఉపాధి కల్పించాలన్నారు. జ్యూట్ బ్యాగ్స్, ప్రసాద కప్స్, నన్నారి తయారీ వంటి చిన్నతరహా కార్యకలాపాల్లో పాల్గొనే గిరిజన మహిళలకు అవసరమైన చేయూతను అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వెంకటశివ ప్రసాద్, హౌసింగ్ పీడీ శ్రీహరి గోపాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కష్టపడే తత్వం ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల టౌన్ : కష్టపడే మనస్తత్వం ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సులభమని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని రైతు నగర్ సమీపంలోని ఫంక్షన్ హాలులో రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఇంటర్‌రైజ్ ఇన్‌స్పైర్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గతేడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన 42 మంది విద్యార్థులకు కలెక్టర్ మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అదేవిధంగా ఇరవై ప్రభుత్వ పాఠశాలల హెడ్‌మాస్టర్లకు మెమెంటోలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి స్పష్టమైన దిశను ఏర్పరుచుకోవాలని, తల్లిదండ్రులు, గురువులు మెచ్చుకునేలా ముందుకు సాగాలని సూచించారు. ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యధిక స్థాయి పోటీ నెలకొంటుందని, విశ్లేషణాత్మకంగా చదవడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 17 లక్షల మంది ఐఐటీ పరీక్షలు, 25 లక్షల మంది నీట్ పరీక్షలు రాయగా, సీట్లు కేవలం లక్ష మాత్రమే అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. కష్టపడితేనే ఏదైనా సాధిస్తామనే విషయాన్ని తెలుసుకుని శ్రమించాలని సూచించారు. ఇటీవల బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన సందర్భంగా విద్యార్థులు టాయిలెట్ల అవసరాన్ని చెప్పారని,




నిధులు లేకపోయినా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వగా రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే సంస్థ స్పందించి అద్భుతమైన టాయిలెట్లు నిర్మించిందని కలెక్టర్ అభినందించారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మదన్ మోహన్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా 'ఇంటర్‌రైజ్ ఇన్‌స్పైర్ అవార్డ్స్'ను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులను ప్రోత్సహించి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే మా లక్ష్యం" అని తెలిపారు. డీఈఓ జనార్ధన్ రెడ్డి, టోల్ ప్లాజా మేనేజర్ సుబ్రమణ్యం, ఎక్స్‌ప్రెస్ వే బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**





మనగళం, ఎమ్మిగనూరు : పత్తి కొనుగోళ్లలో రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పరిధిలో నగర శివార్లలో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ కు వివరించారు. స్పందించిన కలెక్టర్ స్లాట్ బుకింగ్ లో వస్తున్న సాంకేతిక, తేమ శాతం వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పత్తి తేమశాతం (మాయిశ్చరైజేషన్) 20 శాతం వరకు సీసీఐ కొనుగోలు చేయాలని ఇప్పటికే లేఖ రాశామని చెప్పారు. ప్రస్తుతం 12% వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, 13% నుండి 14% తేమ ఉన్న పత్తిని సైతంకొనుగోలు చేయాలని సీసీఐ అధికారులకు సూచించాం అని జిల్లా కలెక్టర్ వివరించారు.

# డ్రైనేజీ కాలువలు, రోడ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల





మన గళండోన్ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై నిరంతరం దృష్టి సారిస్తున్న గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఈ రోజు బేతంచర్ల రోడ్డు నుంచి మాలిక్ బాబా గుడి వైపు మరియు పాతపేట ప్రాంతాలకు వెళ్లే రహదారి మార్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రహదారి పనుల పురోగతిని వివరంగా ఆరా తీశారు. రోడ్ల నిర్మాణ నాణ్యత, డ్రైనేజ్ సౌకర్యాలు, పక్కదారుల సమీకరణ వంటి అంశాల పై

సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ రహదారి పూర్తి అయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుంది. రాకపోకల సౌకర్యం మెరుగుపడుతుంది. ఈ రోజు నుంచే పనులను వేగవంతం చేస్తే రాబోయే రోజుల్లో ప్రజలకు ఉపశమనం కలుగుతుంది. నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ పనులను తక్షణమే పూర్తి చేయాలి," అని సూచించారు. అలాగే రోడ్డు పక్కన నీటి నిల్వలు, గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా మురుగు వ్యవస్థను బలపరచాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి అభివృద్ధి పనిని సమయానుసారం పూర్తి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డీఎస్పీ శ్రీ శ్రీనివాసులు , సీఐ శ్రీ ఇమ్తియాజ్ బాషా ,ఎస్సై శ్రీ నరేంద్ర ,మున్సిపల్ కమిషనర్ శ్రీ ప్రసాద్ గౌడ్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ హరికిషన్ , మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ అప్లికేషన్‌ల ఆధారంగా డిజిటల్ జనాభా గణన

**- జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**

మనగళం, నంద్యాల: సెన్సస్ ప్రీటెస్ట్ శిక్షణా కార్యక్రమం నవంబర్ 4 నుండి 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు కొనసాగుతుందని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తెలిపారు. మంగళవారం రామకృష్ణ పీజీ కాలేజీలో రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన నాలుగు ప్రాంతాలలో భాగంగా మహానంది మండలం సెన్సస్ ప్రీటెస్ట్ కార్యక్రమానికి ఎంపికైంది. ఈ మేరకు ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జేసీ హాజరై ప్రసంగించారు. సెన్సస్ ప్రీటెస్ట్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనేవారికి జనాభా గణన ప్రక్రియ, డిజిటల్ డేటా సేకరణ విధానం, ప్రజలతో సమన్వయం, ఫీల్డ్‌లో అనుసరించాల్సిన మార్గదర్శకాలు వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించబడుతుందని చెప్పారు. ఈసారి జరిగే జనాభా గణనలో కొత్తగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యం ప్రవేశపెట్టబడిందని, దీని ద్వారా ప్రజలు స్వయంగా తమ వివరాలను నవంబర్ 1నుండి నవంబర్ 7 వరకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని వివరించారు. మొత్తం జనాభా గణన ప్రక్రియ ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో, మొబైల్ అప్లికేషన్‌ల సాయంతో నిర్వహించబడుతుందని, ఇది పారదర్శకత, సమయపాలన, ఖచ్చితత్వాన్ని పెంపొందించడంలో దోహదపడుతుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.



బుధవారం
05 - 11 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (04.11.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.



# కర్నూలు వారి చే సాంస్కృతిక కార్యక్రమాలు







మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు ( 03.11.2025) శ్రీ బి. కె. గీతాంజలి మరియు వారి బృందం, కర్నూలు వారిచే భక్తిరంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భక్తిరంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శ్రీగణనాథం, శంకరాపూజితే శారదే, శంభో మహాదేవ, భో...శంభో శివశంభో, శివ శివ శంకరా, నటరాజస్వామి మరియు పలు శివకీర్తనలను గీతాంజలి తదితరులు ఆలాపిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మృదంగ సహకారాన్ని కె. సుధాకర్, తబలా సహకారాన్ని వెంకటేశ్వర్లు, కీబోర్డు సహకారాన్ని రఘువయ్యస్వామి అందిస్తున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీమతి కె. ప్రమీల భాగవతారిణి, రాయచోటి, అన్నమయ్య జిల్లా వారిచే రుద్రాక్షతులాభారం పై హరికథగానం చేయబడింది. ఈ కార్యక్రమానికి తబలా సహకారాన్ని శ్రీ వీరభద్రుడు, హార్మోనియం కార్యక్రమాన్ని శ్రీ మురళీ అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆర్ అండ్ బీ, ఫారెస్ట్ మరియు మెగా పవర్ గ్రిడ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కోట్ల





మన గళండోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఈరోజు మంగళవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆయన మాట్లాడుతూ

గోరుకల్ రిజర్వాయర్ నుండి డోన్ నియోజకవర్గంలో నీటి సరఫరా, పైపులైన్ మరియు రాకపోకల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేషనల్ హైవే 340బి పనులు ఎటువంటి అడ్డంకులు లేకుండా సజావుగా కొనసాగేలా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయం చేసుకోవాలని సూచించారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసే దిశగా కృషి చేయాలని గారు స్పష్టంగా తెలిపారు. అదేవిధంగా డోన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన ప్రతి రూపాయి ప్రజల మేలు కోసం వినియోగించబడాలి. గోరుకల్ రిజర్వాయర్ ప్రాజెక్ట్, రోడ్ల అభివృద్ధి, విద్యుత్ సరఫరా వంటి పనులు సమయపాలనతో నాణ్యతతో పూర్తి కావాలి. ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తేనే ప్రజల విశ్వాసం నిలుస్తుంది అని అన్నారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ( 04.11.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం



మనగళం రామకృష్ణాపురం లో కోటి సంతకాల కార్యక్రమం కృష్ణగిరి మండలం రామకృష్ణాపురం గ్రామంలో మంగళవారం రాత్రి వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పీపీపీ విధానంతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని, అలాగే వైద్య సేవలు కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా పోతాయని వైఎస్ఆర్సీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ గారి పిలుపుతో, కృష్ణగిరి మండల ఉపాధ్యక్షులు కే. సుభాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రచ్చబండలో ప్రజల ఆమోదంతో సంతకాల సేకరణ చేపట్టారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు సామాన్య ప్రజల విద్య, వైద్య రంగాలను దెబ్బతీస్తున్నాయని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ రంగానికి అప్పగించడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమని వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు లింగుట్ల రామాంజ, కురుపాటి నాయుడు, వడ్డే రాజు, చిన్న యలయ్య, కురువ సురేష్, కే. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం




మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (04.11.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్య రోజులలో బయలు వీర భద్ర స్వామి వారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలు వీర భద్రస్వామి వారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# ట్రంప్ టారిఫ్‌ల్లో భారత్ టాప్

న్యూఢిల్లీ,, నవంబర్ 4, మనగళం :అమెరికా సుంకాల జాబితాలో ఇప్పుడు భారత్‌దే అగ్రస్థానం. ఇంతకుముందు చైనాపై అధిక సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. చైనాతో స్నేహం కుదుర్చుకున్న అనంతరం ఆ దేశం నుంచి దిగుమతయ్యే వస్తువులపై ఉన్న 57 శాతం సుంకాలను 47 శాతానికి తగ్గించారు. ముఖ్యంగా ఫెంటానిల్ తయారీలో ఉపయోగించే చైనా రసాయనాలపై ఉన్న 20 శాతం సుంకాలను 10 శాతానికి కుదించారు. అంతేకాకుండా 100 శాతం సుంకాలు విధించే ఆలోచననూ అమెరికా వదిలేసింది. గత వారం దక్షిణ కొరియాలోని బుసాన్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో జరిగిన ట్రంప్ భేటీ తర్వాత అమెరికా విదేశాంగ విధానంలో పెద్ద మార్పులు చోటు చేసుకున్నాయి. ఇరు దేశాల మధ్య కుదిరిన కీలక ఒప్పందాలతో అమెరికా–చైనా ఉద్రిక్తతలు తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు భారత్‌పైనే అమెరికా అత్యధిక సుంకాలు విధిస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఈ ఏడాది ఆగస్టులో అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ ఉత్పత్తులపై ట్రంప్ ప్రభుత్వం 50 శాతం సుంకాలు విధించింది. వాణిజ్య ఒప్పందాల్లో ఆలస్యం చేస్తున్నదన్న కారణంతో 25 శాతం, రష్యా నుంచి ముడి చమురు దిగుమతులపై ఆగ్రహంతో మరో 25 శాతం సుంకాలను విధించారు. ఈ విధంగా మొత్తం 50 శాతం సుంకాలు అమలులోకి వచ్చాయి. ఇక చైనాపై సుంకాలు తగ్గడంతో భారత్‌పై టారిఫ్‌లు అత్యధికంగా మారాయి. ప్రస్తుతం చైనాపై 47 శాతం సుంకాలు ఉండగా, భారత్‌పై 50 శాతం కొనసాగుతున్నాయి. అంతేకాకుండా భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే 250 శాతం వరకు సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు.

# బిల్లులు కట్టకుండానే ఉడాయించిన లీగ్ నిర్వాహకులు

శ్రీనగర్, నవంబర్ 4, మనగళం: ఇండియన్ హెవెన్ ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌పై వివాదం చెలరేగింది. ఈ లీగ్ నిర్వాహకులపై జమ్మూ కశ్మీర్ పోలీసులు మోసం కేసు నమోదు చేశారు. శ్రీనగర్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో అంతర్జాతీయ ఆటగాళ్లు పాల్గొన్నారు. అందులో పశ్చిమ ఇండీస్ స్టార్ క్రికెటర్ క్రిస్ గేల్ కూడా ఉన్నారు. అయితే టోర్నీ ముగిసిన తర్వాత నిర్వాహకులు హోటల్ బిల్లులు, చెల్లింపులు చేయకుండానే పరారైనట్లు ఫిర్యాదు వచ్చింది. దీంతో శ్రీనగర్‌లోని రాజ్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. భారతీయ దండన స్మృతిలోని మోసం కేసు కింద విచారణ ప్రారంభమైందని అధికారులు తెలిపారు. అక్టోబర్ 25న ప్రారంభమైన లీగ్ బక్షీ స్టేడియంలో అక్టోబర్ 25న ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. రాష్ట్ర క్రీడామంత్రి సతీష్ శర్మ ఈ లీగ్‌ను ప్రారంభించారు. పంజాబ్‌లోని మొహాలీకి చెందిన 'యువ సొసైటీ' అనే సంస్థ ఈ టోర్నీని నిర్వహించింది. నవంబర్ 8న ముగియాల్సిన ఈ లీగ్ ఆదివారం నాటికే అర్థాంతరంగా ముగిసిపోయింది. చెల్లింపులు లేక ఆటగాళ్ల ఆగ్రహం హోటల్ బిల్లులు, ఆటగాళ్ల పేమెంట్లు ఇవ్వకపోవడంతో వివాదం ముదిరింది. నిర్వాహకులు చెల్లింపులు చేయకుండానే వెళ్లిపోయారని హోటల్ సిబ్బంది తెలిపారు. దీంతో విదేశీ ఆటగాళ్లు, అంపైర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంగ్లండ్ అంపైర్ మెలిసా జునిపర్ మాట్లాడుతూ %–% "ఒక్క రూపాయి కూడా మాకు చెల్లించలేదు. నిర్వాహకుల ఫోన్లు స్విచాఫ్ చేశారు" అని ఆరోపించారు. అధికారులు, రాజకీయ నేతల స్పందన ఈ ఘటనపై జమ్మూ కశ్మీర్ క్రీడా మండలి స్పందించేందుకు నిరాకరించింది. "మేము కేవలం వేదిక మాత్రమే ఇచ్చాము, టోర్నీ నిర్వహణలో మాకు ఎలాంటి ప్రమేయం లేదు" అని స్పష్టం చేసింది. అయితే ఈ ఘటనతో రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చారని జమ్మూ కశ్మీర్ బీజేపీ మండిపడింది. క్రీడా రంగంలో పారదర్శకతను కాపాడాలని, ఇలాంటి మోసపూరిత సంఘటనలను ఖండిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# చెన్నైకి షాక్.. నెహ్రా నిర్ణయం మారింది




ముంబై, నవంబర్ 4 :మనగళం: టీమిండియా స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను తమ జట్టులోకి తెచ్చుకోవాలని చెన్నై సూపర్‌కింగ్స్ తీవ్రంగా ప్రయత్నించినా, గుజరాత్ టైటాన్స్ మెంటార్ ఆశిష్ నెహ్రా మాత్రం ససేమిరా అన్నాడట. సుందర్‌ను వదిలే ఉద్దేశం లేదని గుజరాత్ యాజమాన్యం స్పష్టం చేసింది. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌లో హోబార్ట్ వేదికగా వాషింగ్టన్ సుందర్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అదే సమయంలో ఐపీఎల్‌లో అతడిని చెన్నై సూపర్‌కింగ్స్ దక్కించుకునేందుకు ఆసక్తి చూపింది. "చెన్నైకి వస్తున్నాడు" అంటూ కొన్ని రోజుల క్రితం వచ్చిన రూమర్స్ నిజం కావచ్చని అప్పటివరకు అనుకున్నా, ఇప్పుడు ఆ అవకాశం పూర్తిగా లేకపోయినట్టే. సుందర్ కోసం చెన్నై ప్రయత్నాలు చేసినా, గుజరాత్ టైటాన్స్ హెడ్‌కోచ్ ఆశిష్ నెహ్రా ఆ ట్రేడ్ ప్రతిపాదనను పూర్తిగా తిరస్కరించాడని క్రిక్‌బజ్ పేర్కొంది. గుజరాత్ యాజమాన్యం సుందర్‌ను వదిలే ఉద్దేశం లేదని చెన్నైకి ముందుగానే తెలిపిందట. ఈ నిర్ణయం సుందర్ ఆస్ట్రేలియాపై హోబార్ట్‌లో చేసిన అద్భుత ఇన్నింగ్స్‌కి ముందే తీసుకున్నదని సమాచారం. ఆ మ్యాచ్‌లో సుందర్ బ్యాటింగ్ చూసిన తర్వాత గుజరాత్ మేనేజ్‌మెంట్ అతడిని వదిలేయకూడదని నిర్ణయించుకుందట. పవర్‌ప్లేలో బౌలింగ్ చేయగలడు, చివర్లో బ్యాటింగ్‌లో దూకుడుగా రాణించగలడు అనే నమ్మకం నెహ్రాకు ఉంది. అందుకే సుందర్‌ను వదులుకోవడంపై వెనకడుగు వేసాడు. వాషింగ్టన్ సుందర్‌ను గుజరాత్ టైటాన్స్ చివరి మెగా వేలంలో రూ.3.2 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పటి నుంచి అతని కెరీర్ వేగంగా ఎదిగింది. గత సీజన్‌లో కేవలం ఆరు మ్యాచ్‌లు మాత్రమే ఆడినా, వాటిలో గుర్తుండిపోయే ప్రదర్శనలిచ్చాడు. 49 పరుగులు హైయెస్ట్ స్కోర్‌గా నమోదు చేసుకున్న సుందర్ మొత్తం 133 పరుగులు 166 స్ట్రైక్ రేట్‌తో చేశాడు. ఐపీఎల్ 2025లో గుజరాత్ తరఫున కీలక పాత్ర పోషించిన సుందర్, ప్రస్తుతం టీమిండియా జట్టులో అన్ని ఫార్మాట్లలో స్థానం దక్కించుకున్నాడు. బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ రాణిస్తూ నిజమైన ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌లో రవీంద్ర జడేజాతో పాటు మరో కీలక స్పిన్ ఆల్‌రౌండర్‌గా స్థానం సంపాదించాడు.

# 'వరల్డ్ కప్ రన్నరప్‌గా నిలిస్తే రూ.8 వేలు'..




ముంబై, నవంబర్ 4 :మనగళం: భారత మహిళా క్రికెట్ జట్టు వన్డే వరల్డ్ కప్ గెలిచి చరిత్ర సృష్టించింది. ఈ విజయం మహిళా క్రికెట్‌కు బీసీసీఐ నుంచి రూ. 51 కోట్ల నజరానా, ఐసీసీ నుంచి రూ. 39 కోట్ల ప్రైజ్‌మనీని తెచ్చిపెట్టింది. 2005లో రన్నరప్‌గా నిలిచినప్పుడు కేవలం రూ. 8 వేలు మాత్రమే అందుకున్న మహిళా క్రికెటర్ల పరిస్థితిని మిథాలీ రాజ్ గుర్తుచేసుకున్నారు. జై షా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మహిళా క్రికెట్‌లో గణనీయమైన మార్పులు వచ్చాయి.మహిళల వన్డే వరల్డ్ కప్ చరిత్రలో టీమిండియా ప్రభంజనం సృష్టించింది. ఎన్నో దశాబ్దాలుగా అందని ద్రాక్షాలా మారిన వరల్డ్‌కప్ ట్రోఫీని హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు ఒడిసి పట్టుకుంది. ఈ ట్రోఫీతో భారత మహిళా క్రికెట్ ముఖపటం మొత్తం మారిపోయింది. వరల్డ్ కప్ విజేతగా నిలిచిన జట్టుకు బీసీసీఐ ఏకంగా రూ. 51 కోట్ల నజరానా ప్రకటించింది. ఇది కాకుండా వరల్డ్ కప్ విజేతకు ఐసీసీ రూ. 39 కోట్ల ప్రైజ్‌మనీ అందించింది. దాంతో మొత్తం టీమిండియా మహిళా జట్టుకు రూ. 90 కోట్ల నగదు అందినట్లయింది!కానీ.. ఇరవై ఏళ్ల కిందట భారత మహిళా జట్టు పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో మాటల్లో చెప్పలేం. 2005 మహిళల వన్డే వరల్డ్ కప్‌లో టీమిండియా రన్నరప్‌గా నిలిచింది. ఆస్ట్రేలియా చేతిలో భారత మహిళా జట్టు ఓటమిపాలయింది. ఆ సమయంలో భారత మహిళా క్రికెట్ ప్లేయర్లకు బోర్డు అందించిన వేతనం ఎంతో తెలిస్తా షాక్ అవుతారు. మ్యాచ్‌కి రూ. వెయ్యి చొప్పున, ఎనిమిది మ్యాచ్‌లకు రూ. 8 వేలు మాత్రమే ఇచ్చారట! ఇది నేరుగా లేడీ టెండూల్కర్‌గా పిలిచే, టీమిండియా ఉమెన్స్ లెజండ్రీ క్రికెటర్ మిథాలీ రాజ్ చెప్పిన విషయం.టీమిండియా మహిళా క్రికెటర్ల ప్రైజ్‌మనీ, వేతనాలు విషయం ఇప్పుడు ప్రస్తావనకు వస్తున్న సమయంలో మిథాలీ రాజ్ పాత వీడియో ఒకటి వైరల్ అవుతోంది. మహిళా క్రికెటర్లు బీసీసీఐ అధీనంలోకి రాకముందు వారు పొందిన తక్కువ పారితోషికం గురించి ఆ వీడియోలో చెప్పింది. జైషా బీసీసీఐ ఛైర్మన్ అయిన తర్వాత మహిళల క్రికెట్ ఎలా మెరుగుపడిందో వివరించింది.

మిథాలీ లల్లన్‌టాప్‌తో మాట్లాడుతుండగా "ఆ సమయంలో ఎలాంటి వార్షిక కాంట్రాక్ట్ ఉండేది కాదు. బీసీసీఐ అధీనంలోకి వచ్చిన తర్వాతే కాంట్రాక్టులు ప్రారంభమయ్యాయి. మ్యాచ్ ఫీజు కూడా ఏదీ ఉండేది కాదు. నేను తప్పు చెబుతుంటే మన్నించాలి కానీ, 2005లో మనం రన్నరప్‌గా నిలిచినప్పుడు, ఒక్క మ్యాచ్‌కు కేవలం రూ. 1000 చొప్పున ఇచ్చారు. మొత్తం ఎనిమిది మ్యాచ్‌లు ఆడాం. అంటే మొత్తం రూ. 8,000 మాత్రమే. అప్పట్లో ఈ క్రీడలో డబ్బు అన్నది అసలు లేదు. బీసీసీఐ చేతుల్లోకి వచ్చిన తర్వాతే సిరీస్ ఫీజులు, మ్యాచ్ ఫీజులు ప్రారంభమయ్యాయి. ఇటీవలే సమాన వేతన విధానం అమల్లోకి వచ్చింది" అని ఆమె గుర్తుచేసుకుంది. 2019 - 2024 మధ్య కాలంలో జై షా బీసీసీఐ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. జైషా ఆ పగ్గాలు చేపట్టిన వెంటనే భారత క్రికెట్ ముఖచిత్రం మొత్తం మారిపోయింది. ముఖ్యంగా మహిళా క్రికెట్‌పై దృష్టి సారించి పురుషులతో సమానంగా వారికి కూడా అన్నీ అందేలా చేశారు. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ప్రారంభించడమే కాకుండా, బీసీసీఐ తరఫున ఆడుతున్న ప్రతి క్రికెటర్‌కి లింగ భేదం లేకుండా సమాన వేతన విధానం అమలు చేసి ఒక చారిత్రాత్మక మార్పు తీసుకొచ్చారు జై షా సహకారంతోనే ఇవాళ భారత మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ విజేతగా నిలిచింది అని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. బీసీసీఐ నుంచి ఐసీసీకి వెళ్లిన తర్వాత మరో విప్లవాత్మక దిశగా అడుగులు వేసి, మహిళా వన్డే వరల్డ్ కప్ ప్రైజ్‌మనీని పురుషుల కంటే ఏమాత్రం తీసిపోకుండా ప్రకటించారు. గతంలో మహిళలకు ఇచ్చిన ప్రైజ్‌మనీ కంటే ఏకంగా 297 శాతం పెంచి ఉమెన్స్ క్రికెట్‌ను ప్రోత్సహించారు.

# భారత జాతీయ గీతం ఆలపించిన పాక్ ఫ్యాన్..






ముంబై, నవంబర్ 4 :మనగళం: ఇటీవల ఐసీసీ మహిళల ప్రపంచకప్ ఫైనల్ సందర్భంగా చోటుచేసుకున్న ఒక హృదయస్పర్శి ఘటన ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఆ మ్యాచ్ ప్రారంభానికి ముందు భారత జాతీయ గీతం "జన గణ మన" ఆలపించిన సమయంలో, పాకిస్తాన్‌కు చెందిన ఒక అభిమాని ఆ గీతాన్ని ఇష్టంతో, గౌరవంతో పాడాడు. ఎలాంటి తడబాటు లేకుండా, సంపూర్ణ శ్రద్ధతో భారత జాతీయ గీతానికి స్వరమిచ్చిన ఆ దృశ్యం చూసి భారతీయ అభిమానులు ఆనందంతో మునిగిపోయారు. క్రీడల అసలైన స్ఫూర్తి, మానవత్వం ఏంటో ఆ క్షణం చూపించింది. సరిహద్దులు చెరిపేసే క్రీడల శక్తి ఈ సంఘటన ద్వారా మరోసారి రుజువైంది. స్టేడియంలో ఈ దృశ్యం చూసిన అభిమానులు మాత్రమే కాదు, వీడియో ద్వారా చూసిన లక్షలాది మంది నెటిజన్లు కూడా భావోద్వేగానికి గురయ్యారు. "ప్రేమకు, గౌరవానికి భాష ఉండదు," "ఇదే క్రీడల నిజమైన ఆత్మ," అంటూ ఆ పాకిస్తానీ అభిమాని పట్ల ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. పొరుగు దేశాల మధ్య రాజకీయ, భౌగోళిక విభేదాలు ఉన్నప్పటికీ, క్రీడల ద్వారా కలిగే మానవీయ అనుబంధం ఎప్పటికీ నిలిచిపోతుందనే సందేశాన్ని ఈ ఘటన స్పష్టంగా తెలియజేసింది. మైదానంలో జట్లు గెలుపు కోసం పోరాడినా, అభిమానుల మనసుల్లో మాత్రం ప్రేమ, గౌరవం, మానవత్వం నిలిచేలా ఈ సంఘటన చూపించింది. ఈ వీడియో ఇరు దేశాల ప్రజల మనసులను తాకి, క్రీడలే అసలైన స్ఫూర్తి అని మరోసారి గుర్తుచేసింది.

# వన్డే కప్ తర్వాత జెమీమా బ్రాండ్ వాల్యూ దూసుకెళ్లింది









ముంబై, నవంబర్ 4 :మనగళం: భారత మహిళా జట్టు వన్డే ప్రపంచకప్ విజయంతో దేశవ్యాప్తంగా సంబరాలు నిండిపోయాయి. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కలను నెరవేర్చిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం భారత క్రీడా చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోయింది. ఈ విజయం కేవలం ట్రోఫీ వరకే పరిమితం కాలేదు. జట్టులోని ఆటగాళ్లకు కొత్త గుర్తింపు, కొత్త గౌరవం, కొత్త ఆదాయం తెచ్చిపెట్టింది. ప్రపంచకప్ గెలుపుతో మహిళా క్రికెటర్ల క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, షఫాలి వర్మ, దీప్తి శర్మ వంటి ఆటగాళ్ల సోషల్ మీడియా ఫాలోవర్లు రెట్టింపయ్యారు. అదే సమయంలో వారి బ్రాండ్ విలువలు కూడా విపరీతంగా పెరిగాయి. క్రికెటర్లకు లభించే బ్రాండ్ ప్రమోషన్ ఫీజులు 25 శాతం నుంచి 100 శాతం వరకు పెరిగినట్లు మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన జెమీమా రోడ్రిగ్స్ ప్రస్తుతం మహిళా క్రికెటర్లలో అత్యధికంగా దృష్టిని ఆకర్షిస్తోంది. ఆమె బ్రాండ్ విలువ 100 శాతం పెరిగినట్లు సమాచారం. అంతకుముందు జెమీమా ఒక్కో బ్రాండ్ ప్రచారానికి రూ.75 లక్షలు తీసుకుంటుండగా, ఇప్పుడు అది రూ.1.5 కోట్లకు పెరిగిందని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. ప్రపంచకప్ అనంతరం దాదాపు 10కి పైగా కొత్త బ్రాండ్‌లు ఆమెను సంప్రదించాయని జేఎస్‌డబ్ల్యూ కమర్షియల్ విభాగం అధికారి కరణ్ యాదవ్ తెలిపారు. ఇక దేశంలో అత్యధిక పారితోషికం పొందుతున్న మహిళా క్రికెటర్ స్మృతి మంధాన ఇప్పటికే నైక్, హెర్బాలైఫ్, హ్యుందయ్, ఎస్బీఐ, గల్ఫ్ ఆయిల్, రెక్సోనా, పీఎన్‌బీ మెట్‌లైఫ్ ఇన్సూరెన్స్ వంటి దాదాపు 16 బ్రాండ్‌లకు ప్రచారకర్తగా ఉన్నారు. ఒక్కో బ్రాండ్ కోసం ఆమె రూ.1.5 నుంచి 2 కోట్ల వరకు పారితోషికం పొందుతున్నట్లు సమాచారం. వన్డే కప్ విజయం తర్వాత మహిళా క్రికెటర్లు ఇప్పుడు కేవలం క్రీడా రంగానికే పరిమితం కాకుండా బ్రాండ్ ప్రపంచంలోనూ కొత్త చరిత్ర సృష్టిస్తున్నారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310